# కమ్యూనిస్టులది ఎప్పుడూ ప్రజల పక్షమే..



-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
-సిపిఐలో భారీ చేరికలు
-సిపిఐ సర్పంచ్ సహా వందలాది కుటుంబాలు చేరిక

2లో

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 28 | ఏప్రిల్ | 2024
పేజీలు 8

## గెలుపు ఖాయం..
# రికార్డు మెజార్టీయే లక్ష్యం




-ఖమ్మం, పాలేరు నియోజకవర్గ సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల
-పాలేరు సమావేశంలో పాల్గొన్న సంభాని
-హాజరైన వామపక్షాల నాయకులు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు ఖరారైందని కానీ రికార్డు మెజార్టీతో గెలిపించడమే లక్ష్యం కావాలని కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. శాసన సభ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని తలదన్నే రీతిలో గెలుపు సాధించాలని వారు కార్యకర్తలకు ఉద్బోధించారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఖమ్మం శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ వామపక్షాల సంయుక్త సమావేశం స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో జరగగా పాలేరు నియోజక వర్గ సమావేశం రూరల్ మండలం టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికార, అహంకార మదంతో విర్రవిగిన బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు చెంపచెల్లుమనిపించారని ఈ ఎన్నికల్లో కూడా అదే రీతిలో వ్యవహరించాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియమ్మ కోసం తెలంగాణలోని

మిగతా 2లో..




## తెలంగాణ వాణి కోసం
# నామను గెలిపించండి



-జిల్లా ఎల్లలు తెలియని వ్యక్తులను ఓడించండి
-కేసిఆర్ యాత్రను జయప్రదం చేయండి
-బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటులో తెలంగాణ వాణి వినపడాలంటే కాంగ్రెస్ పార్టీని ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని బిఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్లమెంటు సభ్యులు ఏనాడు తెలంగాణ గురించి పార్లమెంటులో మాట్లాడలేదని వారు తెలిపారు. శనివారం ఖమ్మం బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంటు బిఆర్ఎస్

మిగతా 2లో..



# గెలుపు ఖాయం.. రికార్డు మెజార్టీయే లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)
అన్ని ఎంపి స్థానాల్లోను కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. మతోన్మాద బిజెపి సర్కార్‌ను గద్దె దించాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అరుదైన అవకాశం కల్పించారని పార్లమెంటు ఎన్నికల్లో సైతం తిరిగి బిఆర్ఎస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలన్నారు. పదేళ్ల కాలంలో తెలంగాణ ను అస్త వ్యస్థం చేసిన బిఆర్ఎస్‌ను మరోమారు చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కేసిఆర్ ఏదో మాయ మాటలు చెప్పేందుకు తిరుగుతున్నారని ఆయన మాటలను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలన కంటే మెరుగైన రీతిలోనే పాలన సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 40 ఏళ్ల కాలంలో జిల్లా అభివృద్ధి కోసం కృషి చేశామని మరోసారి పార్లమెంటు అభ్యర్థిగా రఘురాంరెడ్డిని గెలిపిస్తే పాలేరులా పనిచేసి ప్రజల అవసరాలను తీరుస్తామన్నారు. గోదావరి నది జలాలతో ఖమ్మంజిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, పిసిసి పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్, మద్దినేని స్వర్ణకుమారి, నల్లమల వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రం, జబ్బార్, కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాణి కోసం నామను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)
అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఖమ్మంజిల్లా రైతు బిడ్డనని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే బతికానని ఇక్కడి ప్రజలతో నిత్యం కలిసి ఉంటానని తెలిపారు. ప్రజాశీర్వాదంతో మరల గెలిపించాలని పార్లమెంటులో ప్రజా సమస్యలపై కోట్లాడి ఖమ్మంజిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని నామ తెలిపారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం ప్రజలతో అవినావభావ సంబం ధం కలిగిన నామను గెలిపించాల్సిన బాధ్యత జిల్లా ప్రజలపై ఉందన్నారు. ఈనెల 29, 30 తేదీలల్లో ఖమ్మంజిల్లాలో జరిగే కేసిఆర్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ 60 ఏళ్ల పాటు గోసపెట్టిన కాంగ్రెస్ మరల ఇప్పుడు అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమి లేదని ఆయన స్పష్టం చేశారు. ఉన్న ఒక్క రాజ్యసభ సీటును బిసిలకు ఇచ్చిన కేసిఆర్‌కు బిసిలు అండగా నిలవాలన్నా రు. శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా ఎల్లలు, నైసర్గిక స్వరూపం,



సమస్యలు తెలియనటువంటి వ్యక్తులు పోటీలో ఉన్నారని వారిని ఓడించాలని విజ్ఞప్తి చేశారు. చరిత్ర తెలియని వ్యక్తులకు గుణపాఠం చెప్పాలని, టూరిస్టు నాయకులను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కొండబాల కోటేశ్వరరావు, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు ఆర్‌జెసి కృష్ణ, బెల్లం వేణు, బచ్చు విజయ్‌కుమార్, తాజుద్దీన్, తిరుమలరావు, పగడాల నరేందర్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులది ఎప్పుడూ ప్రజల పక్షమే..



**ప్రజాపక్షం/సుజాతనగర్:** కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షమే ఉంటుందని ఏ కష్టం వచ్చినా పేద ప్రజలను ఆదుకుంటామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని మరి తండా గ్రామం నుండి 100 సుజాతనగర్ లోని జండాల సెంటర్ నుంచి 40 కుటుంబాలు, నాయకులగూడెం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుండి సిపిఐ పార్టీలోకి భారీగా చేరారు. మాతృమూర్తి లాంటి పార్టీలోకి చేరిన వారందరికీ ఎర్ర కండవలు కప్పి మనస్పూర్తిగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో కూనం నేని సాంబశివ రావు మాట్లాడుతూ కొన్ని పార్టీలు అధికారం ఉన్నప్పుడే కనిపిస్తాయని, కమ్యూనిస్టు పార్టీ అధికారం ఉన్న లేకపోయినా పేదల కోసమే న్యాయం కోసమే పోరాడుతుందన్నారు. ఒకే కుటుంబంల అందరికీ అందుబాటులో ఉంటూ సాధ్యమైనంతవరకు ఏ కష్టం నష్టం వచ్చిన సహాయం అందిస్తామన్నారు. గురు ప్రసాద్, కుమారి రామయ్య నాటి నుంచి నాయకులగూడెం గ్రామంలో పార్టీ కి అనుబంధం ఉందన్నారు. సుజాతనగర్ మండలంలో సిపిఐ కి చాలా బలంగా ఉందని, మరి కొద్ది రోజుల్లో మరింత బలంగా తయారవుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా ఎన్నికల్లో ప్రజలు తమపై అభిమానం చూసి ఆదరించారన్నారు. కొంతమంది నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపిస్తారని ప్రజల్లో కష్టాలు ఉన్నప్పుడే వారిని గుర్తించి ఆదుకోవాలని తెలిపారు. అనంతరం జండాల సెంటర్లో నూతనంగా ఎన్నికైన భూక్య పద్మావతిని సిపిఐ నాయకులు బొడ్డు కేశవరావు ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ సర్పంచ్ మండ నాగ రాజరాజేశ్వరి, వీర రావు, బాలు లక్ష్మీ నారాయణ, మండే నాగేశ్వరరావు, మూడు శీను, శంకర్, గుగులోతు శ్రీను, భూక్య వినోద్, మూడు అస్లీ, చిట్టెమ్మ, బొడ్డు నాగమణి, ఎస్.కె హమీబి, కళావతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, సహాయ కార్యదర్శి పొదిల శ్రీను, వేల్పుల భాస్కర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు, ధర్మారావు, తాళ్ల వెంకటేశ్వర్లు, కుమారి కృష్ణ, ఎంపీటీసీ గణేష్ , మాజీ ఉప సర్పంచ్ బాగం కృష్ణ, వీర్ల దుర్గాప్రసాద్, లింగేష్, దండి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ముక్కెర మురళి, దండు నాగేశ్వరరావు, మండే నాగేశ్వరరావు, మంగ్యా లక్ష్మ , గడ్డం రాజేందర్, నాగేశ్వరరావు, కాట్రవుల రాములు, లావుడియా గోపి, భూక్య కృష్ణ, దండు సురేష్, భాగం మోహన్ రావు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మే రెండున సిపిఐ పార్లమెంటు స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం పార్లమెంటు స్థాయి సమావేశం మే రెండున ఉదయం 11 గంటలకు ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరుగుతుందని సిపిఐ ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్‌కె సాబీర్‌పాషా లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ లు పాల్గొంటారని పోటు ప్రసాద్, ఎస్‌కె సాబీర్‌పాషాలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశానికి సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# బిఆర్ఎస్‌కు కృష్ణచైతన్య రాజీనామా



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఏ కార్యక్రమం అప్పగించినా తనదైన పద్ధతిలో విజయవంతం చేసే చింతనిప్పు కృష్ణచైతన్య బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. గడిచిన శాసన సభ ఎన్నికల్లో సత్తుపల్లి, మధిర నియోజక వర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన చైతన్య బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులుగా పని చేస్తున్నారు. టిడిపి కార్యకర్తగా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన చింతనిప్పు కృష్ణచైతన్య అంచలంచెలుగా ఎదిగారు. టిడిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. చురుకుగా వ్యవహరించే చైతన్య తుమ్మల నాగేశ్వరరావు, బాలసానితో పాటు టిడిపి నుంచి బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ నేతల వ్యవహార శైలి సరిగా లేదని ఓటమి తర్వాత కూడా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే స్థాయిలో నాయకత్వం లేదన్న భావనతో బిఆర్ఎస్ నుంచి వైదొలుగుతున్నట్లు చైతన్య తెలిపారు. ఆయన రాజీనామా లేఖను కేసిఆర్‌తో పాటు జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌కు అందజేశారు. చైతన్య త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రం, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్‌కుమార్ లాంఛంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మంజిల్లాలోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో స్థిరపడటం కోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు, యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం 8886661866, 8886861866 నెంబర్లను సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

# నన్‌బీ కి నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ సీనియర్ సభ్యులు ఫరీద్ సతీమణి నన్‌బీ కి శనివారం సిపిఐ నాయ కులు ఘనంగా నివాళులర్పించారు. ఫరీద్ చేపట్టిన అనేక ప్రజా ఉద్యమాలకు నన్‌బీ తోడుగా నిలిచారు. దారెడు గ్రామంలో బల మైన కమ్యూనిస్టు ఉద్యమానికి ఫరీద్ దంపతులు ఎంతో కృషి చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, స్థానిక సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు పరిశోధనలపై పట్టు సాధించాలి



**- ఇస్రో సైంటిస్ట్ వల్లూరు ఉమమహేశ్వర్**

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** విద్యార్థినిలు పరిశోధనలపై పట్టు సాధించడంతో పాటు ప్రాథమిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఇస్రో సైంటిస్ట్ వల్లూరు ఉమమహేశ్వర్ అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతండాపంచాయతీపరిధిలోని ప్రియదర్శిని కళాశాలలో డిఆర్‌డిఓ,ఇస్రోలో కెరిర్ అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కోడింగ్‌పై నైపుణ్యం పెంపొందించుకోవాలని, సమయానికి తగ్గట్టుగా వివిధ సాంకేతిక అంశాలపై శ్రద్ధ చూపుతే ముందుకు వెళ్ళాలని తెలిపారు. కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ...పరిశోధనలు, అభివృద్ధి చాలా సంస్థలకు కీలకమైన అంశాలన్నారు. వ్యాపారం పరిశ్రమ లేదా జాతీయ స్థాయిలో పోటీ ప్రయోజనాన్ని అందించగల కొత్త మెరుగులను రూపొందించుకోవాలన్నారు. విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తునే పరిశోధనలపై మక్కువ చూపాలన్నారు.అనంతరం విచ్చేసిన అతిథులను కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థినిలతో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ మౌనిక, సుప్రియ, కళాశాల అకాడిమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మే 1న వేతనంతో కూడిన సెలవును ప్రకటించాలి



**ప్రజాపక్షం/కల్లూరుః** మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించాలని కోరుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ లవన్ కుమార్‌కు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికులు డాక్టర్ లవన్ కుమార్ కు అందజేశారు. అంతర్జాతీయ 138వ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీలు ప్రదర్శనలు కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికుల సమస్యలను వివరించాలనికార్మిక వర్గ హక్కుల కోసం పోరాడి ప్రపంచ వ్యాప్తంగా అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని హక్కుల పోరాటంలో చికాగోలో అనేక మంది కార్మికులు ప్రాణాలు వదిలారని నేడు పాలకులు హక్కులను కాల రాస్తున్నారని కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని శ్రమ దోపిడీ జరుగుతుందని ఉద్యోగ భద్రత లేదని, మే ఒకటో తేదీన వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని కోరుతూ మే ఒకటో తేదీన కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరు రామకృష్ణ, వేము రాంబాబు, దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారేలను కలిసిన కాంగ్రెస్ నాయకులు





**ప్రజాపక్షం/దమ్మపేటః** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణలను మండల పరిధిలోని అంకంపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అంకంపాలెం పంచాయతీలో నెలకొన్న సమస్యలను మంత్రి, ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళారు. అంకంపాలెం పంచాయితీ పరిధిలో సుమారు 150 మంది రైతులు వారి పొలం పనులకు కాలువ దాటి వెళ్ళుటకు దారిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీతారామ ప్రాజెక్ట్ కాలువ మీద వంతెన నిర్మాణం చేపట్టాలని వేసవికాలం ముగిసే లోపు వర్షాలు రాకముందే వంతెన పూర్తిచేయాలని స్థానిక ఎంఎల్ఏని కోరగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. అదే విధంగా అంకంపాలెంలో మహిళా డిగ్రీ కళాశాలకు స్థలం అందుబాటులో ఉన్నందున తరగతి గదులు హాస్టల్ వసతి కొరకు భవనాలకు నిధులు మంజూరు చేయించి త్వరలోనే పనులు చేపట్టాలని ఎంఎల్ఏకి తెలపగా ప్రపోజల్ పెట్టామని, ఆర్డర్స్ రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యల అచ్యుతరావు, కె. వి, అంకంపాలెం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాక రమేష్, వగ్గేల పొట్టి, కాకా ప్రసాద్, తాటి రాము, కొండ్రు సాయి, మడకం గంగరాజు, కూరం సతీష్, వాడే ప్రవీణ్, మొకాళ్ళ విజేష్, కూరం నాగేష్, వగ్గేల నవీన్, వెంకటేష్, దిలీప్, విష్ణు, శివ నాగరాజు, అభి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు గైడు పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని ఓటర్లకు ఓటరు గైడ్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మండలంలో కొనసాగుతున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. మండలంలో 31 గ్రామపంచాయతీలలో 62 పోలింగ్ కేంద్రాలలో 53 వేల 716 మంది ఓటర్లకు ఓటరు సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేందుకు 15 పేజీల పుస్తకాన్ని ఇంటింటికి ప్రతి ఓటరుకు గైడును బి ఎల్ వో లు పంపిణీ చేస్తున్నారు. మంచి నాయకుని ఎన్నుకోవాలని దేశ భవిష్యత్తు మార్చే శక్తి ఓటరుకు మాత్రమే ఉందని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎన్నికల సంఘం ముద్రించిన ఈ పుస్తకాన్ని ప్రతి ఓటరుకు గ్రామాలలో బిఎల్ఓ ల ద్వారా చే రవేస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు పోలింగ్ కేంద్రం సమాచారం ఓటింగ్ శాతం పెంచేందుకు చైతన్యం కలిగించేందుకు ముమ్మరం చేస్తున్నారు. మద్యం, నగదు బహుమతులకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును అమ్ముకోకుండా స్వేచ్ఛగా ఓటును వినియోగించుకొని మంచి నాయకుని ఎన్నుకోవాలని భావన కలిగించేందుకు ఈ గైడును ఉపయోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలకు సి విజిల్ యాప్, 1950 డయల్ నంబరును ఉపయోగించుకోవాలని గైడ్ ద్వారా తెలుపుతున్నారు. మరో రెండు రోజుల్లో గైడులు పంపిణీ ప్రతి ఓటరు చేతిలో ఓటర్ స్లిప్పు, గైడ్ ఉంటుందని తహశీల్దార్ తెలిపారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ



**ప్రజాపక్షం/పినపాకః** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులోని ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద సిఆర్పిఎఫ్ డి.ఎస్పీ వృశాలి, పోలీసు సిబ్బంది ముమ్మరంగా వాహనాలను శనివారం తనిఖీ నిర్వహించారు. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి పై రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణంగా అణువణువున తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహన తనిఖీలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవయ్య, ఎస్.ఎస్.టీం అధికారి కోమరం లక్ష్మ ణరావు, పోలీసు సిబ్బంది మల్హూర్, లక్ష్మీ నారాయణ, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# 30న సంగమేశ్వరుని భూమి వేలం పాట

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో గల సంగమేశ్వరుని భూమిని ఈనెల 30న వేలం పాట వేయనున్నట్లు ఆలయ ఇఓ శేషయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వేనెంబర్ 831,832లలోని 4:11కుంటల భూమికి మధ్యాహ్నం 12:30గంటలకు ఆలయ ప్రాంగాణంలో బహిరంగా వేలం ఉంటుందన్నారు. కావున వేలం పాటులో పాల్గొనాలనుకున్న వారు డిపాజిట్ రూ.10వేలు చెల్లించాలన్నారు. దీనిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు ఒత్తిడి గురికాకుండా చేయడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** విద్యార్థులకు పరీక్షలంటే ఒత్తిడి, భయం లేకుండా చేయడమే భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) లక్ష్యమని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రవీణ్ మాట్లాడుతూ...విద్యార్థులు పరీక్ష లంటే ఎటువంటి ఆందోళనలు, ఒత్తిడిలకు గురికాకుండా,వారిలో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో గత 20సంవత్సరాలుగా ప్రముఖ విద్యావేత్త ఐఐటి చుక్కా రామయ్య సారధ్యంలో మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 30వరకు ఆన్‌లైన్‌లో ఎంసెట్, ఆఫ్‌లైన్‌లో నీట్ పరీక్షలకు సంధ్దులు కావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, సహాయ కార్యదర్శులు సంగీత, ప్రేమ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఉమేష్, హేమంత్, నగర నాయకులు వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్పులు ప్రతిఒక్కరికి అందించాలి



**ప్రజాపక్షం/ చింతకాని :** ఓటు వేసేందుకు ఓటర్లు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం ఓటర్లందరికీ ప్రత్యేకంగా పోల్ చిట్టీలు పంపిణీ చేస్తుందని, ప్రతిఒక్కరికి సక్రమంగా పంపిణీ చేయాలని ఖమ్మం ఆర్‌డిఓ గణేష్ బిఎల్ఓలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లిలో పలువురు ఓటర్లకు ఆయన స్వయంగా పోల్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఏ రోజు ఎన్ని పోల్ చిట్టీలు పంపిణీ చేశారనేది ఉన్నతాధికారులకు సాయంత్రం కల్లా బిఎల్ఓలు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, బిఎల్ఓ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష కీ విడుదల




**ప్రజాపక్షం/కారేపల్లిః** కారేపల్లి మండల కేంద్రంలో తెలంగాన మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరిగిన ప్రవేశ పరీక్ష కీ శనివారం విడుదల చేసినట్లు కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహ్మద్ అక్తర్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఈ నెల7న ప్రవేశ పరీక్ష నిర్వహించామని దానికి సంబంధించిన పరీక్ష జవాబులను తెలంగాణ ఎంఎస్.సిజిజి.జీవోవి.ఇన్ సైట్‌లో ఉంచారన్నారు. ఆసక్తి గల వారు జవాబులను సరిచూసుకోవచ్చన్నారు.

# ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త.. ఒక రఘురాంరెడ్డి కావాలి




- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ తుప్పు సామాన్లకు వెళుతుంది : మంత్రి పొంగులేటి
- అదానీ, అంబానీల కోసం మోడీ ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని తగ్గిస్తున్నారు : మంత్రి తుమ్మల
- నన్ను ఆశీర్వదించండి నా జీవితాన్ని ఖమ్మం జిల్లా ప్రజలకు అంకితం చేస్తా : ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి
- బిజెపి మరోమారు అధికారంలోకి వస్తే దేశాన్ని విధ్వంసం చేస్తుంది : దండి సురేష్



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఎన్నికల పోలింగ్‌కు 14రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున ఒక్కో కాంగ్రెస్ కార్యకర్త ఒక రఘురాంరెడ్డిగా ప్రజల్లోకి వెళ్లి కష్ట పడిపనిచేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచా రశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపుని చ్చారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని సత్య నారాయణపురంలో గల టిసివిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సిపిఐ,సిపిఎం పార్టీలతో కలిసి కాంగ్రెస్ పాలేరు నియోజ కవర్గ విస్తృస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. దీనికి రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంసహాయం రఘురాంరెడ్డి, సిపిఐ,సిపిఎం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని 10సంవత్సరాలు పాలించిన ఓ ప్రబు ద్ధుడు 7లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై భారం మోపాడన్నారు. అధికారాన్ని కేవలం తన స్వలాభం కోసం వాడుకుని లక్షల కోట్ల రూపాయాలను దండుకు న్నాడని ధ్వజమెత్తారు. తనకు పదవి ఉన్నప్పుడు గుర్తుకు రాని ప్రజలు ఇప్పుడు గుర్తుకువచ్చి బస్సు యాత్రలు చేస్తుండటం సిగ్గు చేటన్నారు. తప్పకుండా ఈ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఇక తుప్పు సామాన్లకు వెలుతుందన్నారు. ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని,కానీ మరల కుల,మత రాజకీయాలను రెచ్చగొడుతూ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. శ్రీరాము డిని వారే సృష్టించినట్టు ప్రచారం చేసుకుంటున్నారని, వారు లేకపోతే లేరన్నట్టు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. ప్రధాని మోడీ దేశ అభివృద్ధిని పక్కకు పెట్టి ఇతర దేశాలకు పోయి తిరిగిరావడమే సరిపోయిందన్నారు. కాబట్టి ప్రజలు ఆలోచించి బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి రఘురాంరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు మాట్లాడుతూ...మోడీ అంబానీ, అదానీల కోసం ప్రధానమంత్రి పదవికి ఉన్న గౌరవాన్ని తగ్గిస్తూ అబ ద్ధాలు ఆడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే మహిళల మంగళసూత్రాలు, లాక్కుంటారని అడ్డగోలు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. ఇప్పటికే దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోయిందని, రాముడు,అయోధ్య పేరు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థి తుల్లో లేరన్నారు. అనూహ్యంగా ఇండియా కూటమికి దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన పెరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో ఓటమి భయంతోనే ఆయన ఇష్టానుసారంగా అబద్ధాలాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్రతో దేశ ప్రజలందరిని ఏకం చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే కరువు వచ్చినట్టుగా బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. అసలు వర్షాలు పడేది జూన్,జులైలలోనని,కానీ తాము అధికారంలోకి వచ్చింది డిసెంబర్‌లో అన్నారు. కండ్లముందు సత్యాలు ఉండగా కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడటం సబబు కాదన్నారు. శ్రీ శైలానికి బొక్కపెట్టి నీటిని తోడుకుపోతుంటే మిన్నకుండి పోవడమే కాకుండా ప్రాజెక్టులను ధ్వంసం చేసి పిచ్చిపిచ్చి ప్రేలాప నలు చేయడం మానుకోవాలన్నారు. రఘురాంరెడ్డి గెలవడం పక్కా అని, కానీ భారీ మెజార్టీని అందివ్వాలని ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లా డుతూ...తనపై మాజీ ముఖ్యమంత్రి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మొద్దన్నారు. మీకు గడీల పాలన కావాలో లేక ప్రజల పాలన కావాలో తేల్చుకోవాలని పరోక్షంగా నన్ను విమర్శిస్తున్నారన్నారు. తనకు గడీలు లేవని వాటిని ప్రభుత్వానికి అప్పగించడంతో అందులో స్కూల్స్ నడిపిస్తున్నాయ న్నారు. బిఆర్ఎస్ 10సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం ధ్వంసమయ్యిం దన్నారు. కేంద్రలో బిజెపి మతోన్మాద పాలనతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీ స్తుందన్నారు. వీటిని ఆసర చేసుకుని ఇబ్బడిముబ్బడిగా నిత్యవసర ధరలను పెంచారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబె ట్టారన్నారు. తనకు వేసే ప్రతీ ఒక్క ఓటు రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు నన్ను మనుస్ఫూర్తిగా ఆశీర్వ దిస్తే తన జీవితాన్ని వారికే అంకితం చేస్తానన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి దండి సురేష్ మాట్లాడుతూ...బిజెపి మరో మారు అధికారంలోకి వస్తే దేశం విధ్వంసం అవుతుందన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు అధికారాన్ని చేజి క్కించుకుని,దేశ సంపదను కొల్లగొట్టారన్నారు. అదానీ,అంబానీ లాంటి కార్పొరే ట్లకు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాదత్తం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యూ లర్ భావాలతో ప్రజలకు మేలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రజలు దీవించాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, ఖమ్మం జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గా ప్రసాద్, పాలేరునియోజకవర్గ పరిశీల కులు,పిసిసి సభ్యులు అశోక్‌గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగే శ్వరరావు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, పిడమర్తి రవి, సాధు రమేష్‌రెడ్డి, మద్ది మల్లారెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, మద్ది కిషోర్‌రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అజ్మీర అశోక్‌నా యక్, యువజనకాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్, టిపిసిసి రాష్ట్ర కోకన్వీ నర్ ధరావత్ రామ్మూర్తినాయక్, తిరుమలాయపాలెం జెడ్పిటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగీలాల్, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, సిపిఎం నాయ కులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు ఊరడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను, పెరుమాళ్లపల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు రాక టీఏల ఇబ్బందులు





**ప్రజాపక్షం/ చింతకాని :** గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి పనులను చూపిస్తూ విధులు నిర్వహి స్తున్న సాంకేతిక సహాయకుల(టెన్నికల్ అసిస్టెంట్లు)కు మూడు నెలలుగా వేత నాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న వారికి జీతాలు రాక కుటుం బపోషణ భారంగా మారింది. ఈ పథ కంలో కేంద్ర ప్రభుత్వం 90శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10శాతం బడ్జెట్ కేటా యిస్తుంది. ఉపాధి పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న టీఏలకు గత ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 176మంది సాంకేతిక సహాయకులు తీవ్ర ఇబ్బందుల మధ్య విధులు నిర్వహిస్తున్నారు.

**సాంకేతిక సహాయకుల విధులు ఇలా..**

గ్రామసభల్లో గుర్తించిన రైతులు దరఖాస్తు చేసుకున్న వివరాలను నమోదు చేయాలి. ఉపాధి పనులు గుర్తించాలి. కొలతల ప్రకారం పనులను మేట్లకు అప్పగించాలి. మేట్లు ఇచ్చిన కొల తలను ప్రతివారం తనిఖీ చేయాలి. చెక్ మెజర్మెంట్ను జేఈ(జూనియర్ ఇంజనీర్)కి సమ ర్పించాలి. వారం చివరిలో పనులు కొలతలు మస్టర్లలో నమోదు చేయాలి. ఎంబి బుక్కు రికార్డు చేసి ఈసి(ఇంజనీర్ కన్సల్టెన్సీ)కి సమర్పించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరిం చాలి పగిడిపల్లి మనోహర్ (టీఏల సంఘం జిల్లా అధ్యక్షులు) : నిత్యం గ్రామాల్లో కూలీలతో పనులు చేయిస్తున్నాం. 18ఏళ్లుగా అలవెన్సులు పెంచడం లేదు. పెరిగిన నిత్యావసరాల అనుగుణంగా వేతనాలు పెంచాలి. ప్రభుత్వం స్పందించి మూడు నెలల వేతనాలు అందించాలి.

**మూడు నెలలు వేతనాలు అందాలి : ఆర్.సన్యాసయ్య(డిఆర్డిఓ)**

ఉపాధిహామీలో పనిచేస్తున్న టీఏలకు మూడు నెలల వేతనాలు అందించాల్సి ఉంది. ఈ విష యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొద్దిరోజుల్లోనే వేతనాలు అందే అవకాశాలు న్నాయి.

## తాగునీటి సమస్యపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/పినపాక:** ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచా యతీలలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పినపాక ఎంపీఓ వెంక టేశ్వరరావు సూచించారు. శనివారం ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పినపాక మండలం జగ్గారం, వెంకటరావు పేట, పాండురంగాపురం, దుగినేపల్లి, ఈ.బయ్యారం గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామ స్తుల నుండి తాగునీటి సమస్య వస్తుందని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలని సెక్రటరీలకు సూచించారు. దుగినేపల్లి బ్రిడ్జి గుంపు ప్రాంతంలో, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలపగానే వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లారు. సమస్య ఉందని తెలిపిన స్పందించని గ్రామపంచాయతీ సిబ్బం దిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కచ్చితంగా తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పాండురంగాపురం గ్రామపంచాయ తీలో వెంటనే తాగునీటి సమస్యను పరి ష్కరించారు. జగ్గారం, ఈ బయ్యారం గ్రామ పంచాయతీ పోతిరెడ్డిపల్లి, రాయి గూడెం గ్రామాలలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజలకు పని చేయడానికి, ప్రజా సమస్యలు తీర్చ డానికే అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే నేరుగా సెక్రటరీ లకు గాని తనకు గాని తెలపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 23 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నా మని తెలిపారు. ఆఫీసులో కూర్చుని పని చేసే అధికారిని చూసాము కానీ స్వయంగా రోడ్లపై తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చే అధికారిని చూస్తున్నామంటూ ప్రజలు ఎంపిఓ కొనియాడు తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, చంద్రకుమార్, అనూష, నాగిని, గ్రామస్తులు ఈశ్వర్, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రక్షణ చర్యలు ఎక్కడ..?



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూఈలకు ప్రభుత్వం ద్వారా చేపట్టా ల్సిన రక్ష ణ చర్యలు లేకుండా కూలీలతో పని దినాలను నిర్వహిస్తున్న అధికారు లు, మండు తున్న ఎండలకు ఉపాధిహామీ కూలీలకు మంచినీటి సౌకర్యాలు, గుడారాలు లేకుండా వారితో పనిచేయిస్తున్నారు. వీరిలో వయ సు పైబడిన వారు సైతం ఉన్నారు. వాతావరణం రోజురోజుకు వేడెక్కుతుం డడంతో వడదెబ్బ తగిలే అవకాశాలు లేకపోలేదు. వీటన్నింటిని పరిగణ నలోకి తీసుకొని అధికారులు ఇప్పటికైనా తగిన రక్ష ణ చర్యలను చేపట్టి ఉపాధిహామీ కూలీలతో పని దినాలను నిర్వహించాలని కోరుతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉపాధిహా మీని పనిని కొంమంది అధికారులు తమ ఇష్టానుసారంగా సాగిస్తున్నారు. ఇప్పటి కైనా మండల జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి ఉపాధి హామీ కూలీలకు రక్షణ చర్యలను చేపట్టే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# దశాబ్దాల కల నెరవేరిన వేళ..!



-రెండు మండలాలు, అంతర్రాష్ట్ర రాష్ట్రాలను కలిపిన రహదారి
-కొన్ని సంవత్సరాల కల నెరవేరిన వేళ
-మూడు కిలోమీటర్లు నాలుగు కోట్లు నిధులతో నిర్మాణం



**ప్రజాపక్షం/కల్లూరు:** మండల పరిధిలోని పెద్ద కోరుకొండి బసవా పురం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన బిటి రహదారి రూ. 4 కోట్ల రాష్ట్ర బడ్జెట్ నిధులతో మూడు కిలోమీటర్ల రహదారిని నూత నంగా నిర్మించడంతో పెద్ద కోరుకొండి నుంచి వయా బసవాపురం, తాళ్లూరు వెంకటాపురం మీదుగా ఉమ్మడి దేవరపల్లి ఆంధ్ర రాష్ట్రం లోకి నేరుగా వెళ్లేందుకు రహదారి నిర్మించడం పట్ల గ్రామాల ప్రజలు యొ క్క కల నెరవేరింది. దశాబ్దాల తరబడి ఈ రహదారి కోసం పెద్ద కోరు కొండి బసవాపురం, తాళ్లూరు వెంకటాపురం సుమారు పది వేలు పైగా ప్రయాణికులు ఈ రహదారిలో ప్రయాణం చేస్తూ ఉంటారు. దీంతో నర కయాతన తప్పింది. పెద్ద కోరు కొండి మీదుగా బస్వాపురం రహదారిపై ఆంధ్ర రాష్ట్రం వెళ్లేందుకు సులువుగా ఈ మార్గం ఉపయోగపడుతుంది. ఎన్నో సంవత్సరాల బట్టి ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణం తో సంతోషంలో ఉన్నారు. వర్షాకాలంలో ఒకానొక సమయంలో రాకపో కలు నిలిచిపోయాయి. వర్షాకాల కష్టాలు తీరిపోయాయి. ముఖ్యంగా పెద్ద కోరుకొండి, తల్లాడ మండలం బస్వాపురం వెళ్లాలంటే నానా కష్టా లు పడి అతి కష్టం మీద ప్రతిరోజు ఇబ్బందులు పడేవారు. అలాంటి కష్టం నేడు తీరిపోయింది. దీని వలన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు ఇరువైపులా ముండ్ల పొదలు ఉండేవి అలాం టివి. ఇప్పుడు లేకుండా నేరుగా ఇబ్బందులు లేకుండా ధైర్యంగా గమ్య స్థానం చేరడానికి ఉంది. ఈ మార్గం ద్వారా రెండు మండలాల రహ దారి కలయిక ప్రయాణం మరియు అంతర్రాష్ట్ర ప్రయాణం సుఖంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.

# అంగన్‌వాడీలు సమ్మెకు సిద్ధం కావాలి

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్‌లు చేసిన 20 రో జుల సమ్మె సందర్భంగా ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్ రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ స్కీం ద్వారా టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాకు ఒక లక్ష రూపాయలతో పాటు ఆసరా పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చి జీవో విడుదల చేశారు. ఈనాటి ప్రజాపాలన అందిస్తున్నాం అనే కాంగ్రేస్ ప్రభుత్వం ఇటీవల ఐసిడిఎస్ మెమో నెంబర్ 1334/ఐసిఇఎస్ 1/2024 డేట్‌డు ప్రకారం ఏప్రిల్ చివరి నాటికి సర్వీస్ పూర్తి చేసిన అంగన్‌వాడీ టీచర్స్ అందరిని పదవీవిరమణ చేయాలని బెనిఫిట్స్ క్రింద టీచర్స్‌కు ఒక లక్ష, ఆయాకు రూ.50వేలు మంజూరి సర్క్యులర్ విడుదల చేశారు అని అన్నారు. గత ప్రభుత్వం రూ.2లక్షలు టీచర్‌కు, హెల్పర్‌కు ఒక లక్ష రూపాయలు మంజూరి చేస్తామని జీవో విడుదల చేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గతం కంటే ఎక్కువ పెంచాల్సింది పోయి తక్కువ ఇవ్వడం దుర్మార్గమని ఏఐటియుసి అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెల 14వ తేదీ నాటికి అంగన్‌వాడీ గౌరవ వేతనం జీతం ఇచ్చారు అని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రెండు నెల లు కావస్తున్నా ఇంతవరకు పెండింగ్ వేతనం ఇవ్వలేదని అన్నారు. వేస వి సెలవులు ఇస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చి మాట నిలుపుకోలే దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఇస్తున్న ప్రభుత్వం చి న్న పిల్లలు, గర్భిణీలు మండుటెండల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు ఎలా వస్తారో అధికారులు సమాధానం చెప్పాలని, తక్షణమే గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే జీవోను అమలు చేయా లని, కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ రద్దు చేయాలని అన్నారు. లేనియెడల ప్రభుత్వం విధానాలపై అంగన్‌వాడీలు సమ్మెకు సిద్ధం కా వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటియుసి కార్యదర్శి కంచర్ల జమలయ్య, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోనె మధు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశాన్ని సందర్శించిన సిపిఐ బృందం

**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల కేంద్రమైన దమ్మపేట గ్రామపంచాయితీ పరిధిలోని పేరం టాల చెరువు దగ్గర పనిచేస్తున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశాన్ని శనివారం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తంగేళ్ళమూడి శివ కృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ ఆధ్వర్యంలో సందర్శిం చారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు కావల సిన మంచినీరు, నీడ, మందిరాలు లేవని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల ఏఐకెఎస్ ఆధ్వర్యంలో దేనికైనా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ మండల నాయకులు గాజుబోయిన కృష్ణవేణి, ఎస్ కే జాన్ బీ, నక్క నాగమణి, నల్ల ప్రసాద్, దొంగ లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోజు కూలి రూ.600 వెంటనే అమలు చేయాలి




**ప్రజాపక్షం/దమ్మపేట:** ఉపాధి వేతనం రోజు కూలి 600 రూపాయలు వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము అన్నారు. శనివారం దమ్మపేట మండలం వెంకటాద్రి గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల పని ప్రదేశంలో, రోజు తేళ్లు, పాములు, దర్శనమిస్తున్నాయని అన్నారు. తక్షణమే టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు, మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు, టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలని, గడ్డ పలుగులు, పారలు, బొచ్చెలు (త ట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీవో అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలని, 12,000 రూపాయలు జీవన భృతి అమలు చేయాలని, మహిళలకు 2500 రూపా యలు వెంటనే బ్యాంకు ఖాతాలు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిల రైతు సంఘం నాయకులు పందూరి వీరబాబు, మద్దెల సుందరమ్మ, జిల్లబత్తుల శ్రీను, ఎలక హరిబాబు, ఎలక శ్రీను, తుమ్మ రాఘవులు, బీరెల్లి భాస్కరరావు, ఎలక తిరుపతమ్మ, మద్దెల జేమ్స్, ఎలక సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం ఏర్పాటు చెయ్యాలి

**ప్రజాపక్షం/గుండాల :** మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండలం లోని కొడవటంచ గ్రామంలో ఎన్నికల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసి జిల్లా నాయకులు పర్శిక రవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కొడవటంచ, పాలగూడెం,నాగారంగ్రామాలు కలుపుకొని సుమారు నిమిదివందల మంది ఓటర్లు ఉన్నారని , పోలింగ్ కేంద్రానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొడవటంచ, పాల గూడెం,నాగారం గ్రామాల ఓటర్లు ముత్తాపురం పోలింగ్ బూత్‌కు 15కి.మి దూరం వెల్లాల్సి వస్తుందని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎన్నికల అధికారులు, కలెక్టర్, తహసీల్దారులు దీనిని దృష్టిలో ఉంచుకొని కొడవటంచలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మెచ్చా



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల పరిధిలోని రాచురిపల్లి గ్రామంలో శనివారం జరిగిన సోయం ము త్యాలు బుల్లెమ్మ దంపతుల కుమా రుడు వెంకట్ రిసెప్షన్ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూరి వీరయ్య, చిట్టి బాబు, సోయం బాబు, ధన్ రాజ్, శ్రీను తదిత రులు ఉన్నారు.

## ఆయిల్‌ఫాం తోటల సందర్శన



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల పరి ధిలోని గున్నేపల్లి గ్రామంలో గల రైతు బలుసు అప్పారావు ఆయిల్‌ఫామ్ తోటను శనివారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి కె. సూర్యనా రాయణ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయిల్‌ఫామ్, ఇతర ఉద్యాన పంటలైన కొబ్బరి, మామిడి, అరటి, జీడి మామిడి, కూరగాయల్లో తీసుకో వాల్సిన, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూక్ష్మ సేద్య పద్ధతి విధానాలు, బిందు సేద్య పరికరాల వాడుక విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి, గణేష్‌పాడు, నాయుడుపేట రైతులతో పాటు మండల ఉద్యాన అధికారి కె. సందీప్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూగజీవుల పాలిట శాపం



**ప్రజాపక్షం/కారేపల్లి:** గట్టి గాలి వీస్తే తెగిపడే విద్యుత్ తీగలు నేలకు దగ్గరగా వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు మూగజీవాల పాలిట మృత్యుపాపాలుగా తయారవుతున్నా యి. వానాకాలంలో మాత్రమే కనిపించే విద్యుత్ సరఫరా సమస్యలు ప్రస్తుతం అకాల వర్షాలు ఈదురుగాలులతో ఎం డాకాలంలోనూ అనివార్యంగా మారు తున్నాయి. అయినప్పికీ విద్యుత్ అధి కారుల్లో చలనం రావడం లేదు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో నిర్మాణ నిర్వహణ, నిర్వహణ లోపాలు అభంశుభం తెలి యని మూగజీవాల పాలిట శాపాలుగా మారుతున్నాయి. ఇటీవల జరిగిన రెం డు వరుస విద్యుత్ ప్రమాద సంఘటనలో పలు మూగజీవాలు బలి అ య్యాయి. రైతులకు కన్నీళ్ళు మిగిల్చారు. ఘటనలు చోటు చేసుకున్న సందర్భంలోనే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవం లో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సూర్యతండాలో మండలంలోని సూర్యతండా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి విద్యుత్ తీగలు ఎక్కడికక్కడ నేలకొరిగాయి. సూర్యతండా గ్రామ సమీపంలో బానోతు లక్ష్మణ్ పొలంలో నుండి వెళుతున్న త్రీఫేస్ విద్యుత్ తీగ క్రిందపడి ఐదు రోజులవుతున్న గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడంతో నేలకు ఒరిగిన విద్యుత్ తీగకు తగిలి మూడు ఆవులు శనివారం అక్క డికక్కడే మృతి చెందాయి. అదే గ్రామానికి చెందిన బానోతు రాం చంద్, బాదావత్ హన్మ, బానోతు మోతిలాల్ ఆవులుగా గుర్తించినట్లు స్థానికులు తెలిపారు.

## నూర్జహాన్ మృతి పట్ల పువ్వాడ సంతాపం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ డ్రైవర్ ఎండి అహ్మద్ అలీ (బాబా సోదరి) ఎండి నూర్జహాన్ బేగం (76) మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర సంతాపాన్ని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శనివారం నగరంలోని మాణిక్య నగర్‌లో నూర్జహాన్ బేగం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ప్రతీ ఓటరుకు స్లిప్ప అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** పార్లమెంట్ ఎన్నికల కు సంబంధించిన పోల్ స్లిప్పులను ప్రతీ ఓటరు కు అందించే ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ సూచించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి లో శనివారం పోల్ స్లిప్పుల పంపిణీ ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పోల్ స్లిప్పులను ఈ నెల 30 లోపు ప్రతీ ఓటరు కు చేరేలా చూడాలని సూచించారు. అదే విధంగా బల్క్ గా స్లిప్పులు ఇవ్వద్దని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళలో బీఎల్వో లు పంపిణీ చేయాలని సూచించారు. ఎండ తీవ్రత వలన మధ్యాహ్నం పంపిణీ చేయవద్దని సూచించారు. సీ విజిల్ యాఫ్ పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల కు యాప్ ను డౌన్ లోడ్ చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ గౌరీశంకర్, మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యర్రయ్య, సెక్టోరియల్ అధికారి సి.హెచ్.శివ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశ, దిశ కెసిఆర్‌తోనే సాధ్యం

**ప్రజాపక్షం/మణుగూరు:** తెలంగాణ దశ, దిశ కెసిఆర్‌తోనే సాధ్యం అని, ఢిల్లీ లో తెలంగాణ గొంతుక గట్టిగా వినపడాలంటే మన ఎంపీ ల సంఖ్య కూడా బలంగా ఉండాలని మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అస్తిత్వ ప్రతీకగా పనిచేసి పదేళ్ల పాటు సుపరిపాలన అందించిన బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మే 13 న జరగనున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో లోని దాదాపు అన్ని పార్లమెంట్ స్థానాల్లో బి ఆర్ ఎస్ ఆశయాలను, తెలంగాణ భవిష్యత్తు కోసం పార్టీ అవలంభించబోయే విధానాలు వివరించనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి, మాజీ ఎంపీ మలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 30 న మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ బాస్ కె సి ఆర్ భద్రాద్రి జిల్లాలో పర్యటిస్తూ కొత్తగూడెంలో 30వ తేదీ సాయంత్రం రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# తెలంగాణ కోసం పోరాడింది బిఆర్ఎస్సే..

## - మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఏప్రిల్ 24 బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట రింగ్ రోడ్డు వద్ద శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో 10ఏళ్ళ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా అండగా నిలబడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, వగ్గెల పూజ, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపిపి ఫణీంద్ర, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, సంక ప్రసాద్, తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, చిప్పనపల్లి శ్రీను, యూత్ నాయకులు మోహన్, సోమాని రమేష్, తగరం హరి, చరణ్ పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు .. ప్రగతికి మెట్లు

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్ అన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోశనివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని రోడ్ల పక్కన, రైతు వేదికలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో, భూమిలో సేంద్రీయ పదార్ధాన్ని పెంపొందించటం, భూతాపాన్ని నివారించటంలో పచ్చని చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని, ప్రతిఒక్కరూ విధిగా తమ పరిసరాల్లో పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం పెద్ద వాగు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు ఉద్దేశ్యం, పనితీరును కళాశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.రాప్రసాద్, డాక్టర్ పి.రెడ్డిప్రియ, ఆర్.రమేస్, అధ్యాపకులు కె.శిరీష, జగదీశ్వర్, షేక్.అస్లాం, విద్యార్థులు పాల్గొన్నారు.



# అగ్నికి ఆహుతైన రోడ్ల వెంట చెట్లు

**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల ప్రధాన రహదారుల వెంట ఇరువైపులా వేసిన అనేక మొక్కలకు గుర్తుతెఇయని వ్యక్తులు మంట పెడుతూ ఉండడంతో అవి కాలిపోతున్నాయి. అధికారులు పర్యవేక్షలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది కంటికి రెప్పలా కాపాడుతూ మొక్కలను పెంచుతున్నారు. అయితే మొక్కలు ఉన్న ప్రదేశాల్లో రైతులు తమ చెత్తకుప్పలను మంటలు పెడుతూ ఉండడంతో ఆ మంటలు వ్యాపించి అనేక మొక్కులు కాలి బూడిద అయిపోతున్నామని పంచాయతీ సిబ్బంది వాపోతున్నారు.



# చలువ కళ్ల అద్దాలు అందజేసిన సిపి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్ గ్లాసెస్)ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం అందజేశారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు చెందిన వైపిఎస్ హాస్పిటల్ వైద్యులు షేక్ యాకూబ్ పాషా వితరణగా అందజేసిన చలువ కళ్ల అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. మండుటెండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్ గ్లాసెస్ ఉపయోగించుకోవాలని సిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు, ఎస్ఐలు రవి, సాగర్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడండి




**ప్రజాపక్షం/వైరా:** కేంద్రంలో ఉన్న బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని దేశ ప్రజలను కాపాడుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు. సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి 138వ దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించిన గోపాలరావు మాట్లాడుతూ ఏఐటియుసి జెండా కార్మికుల కర్షకుల రక్తంతో 1867 సంవత్సరంలో ఇంగ్లాండ్ దేశంలో ఆవిర్భవించిందని ఆనాటి నుండి ఈనాటి వరకు ఎర్రజెండా కార్మికులకు అండగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు భరోసా కల్పించింది. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా ఎర్రజెండా ఎలాంటి వడదొడుకులకు లొంగలేదని, మేడేను ఘనంగా నిర్వహించి వాడవాడన జెండాలు ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, షేక్ షరీఫ్, మూట కొండ, ముత్తయ్య, రామకృష్ణ, మిట్టపల్లి రాఘవరావు, దాసరి హరీష్, ముగితాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని నేలకొండపల్లి ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత అన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో శనివారం ఉపాధి పనులను పరిశీలించారు. కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మష్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....కూలీలు పథకం యెక్క నిబంధనలు పాటించాలని సూచించారు. మష్టర్ లో పేరు ఉన్న వారు మాత్రమే పని చేయాలని సూచించారు. ఉదయం ఆరు గంటలకే పని వద్ద కు చేరుకోవాలని సూచించారు. కూలీలు ఎండ దెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు సంఖ్య ను మరింత పెంచాలని సూచించారు. వంద రోజుల పని దినాలను ప్రతీ కూలీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, క్షేత్ర సహాయకులు బీ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల కేంద్రంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు తురక నారాయణ ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ సమీపంలో చెరువుల్లో గ్రామీణ ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి ఆయన బిజెపి పార్టీ అభ్యర్థి పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తురక కోటేశ్వరరావు, మైప అనిల్‌కుమార్, సురేష్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజ ప్రగతికి విద్యార్థులే చోదక శక్తి




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కొత్తగూడెం పట్టణంలోని ఊర్దూనగర్ ఫంక్షన్ హాలు కామ్రేడ్ జార్జి, జెసిఎస్ నగర్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.సాంబ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, నాటి మహనీయులు పేర్కొంటే నేటి మన పాలకులు మత గ్రంధాల్లోనే ఉందని చెబుతూ భారే వాట్సా యూనివర్శిటీ నుంచి అనేక అసత్యాలను సృష్టిస్తూ విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేస్తున్నారని, చదువుల్లో సారం లేకుండా చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని పోరాటమని నీరుగారుస్తున్నారు. సమాజ బాధ్యతనుండి విద్యను పక్కకు నెట్టేస్తున్నారు. సమాజ ప్రగతిని మూఢత్వంలోకి నడిపిస్తున్నారు. ఇలాంటి క్రమంలో ఎన్నో పోరాటాలను నిర్వహించిన విద్యార్థులు సమాజ చోదక శక్తిగా ఉన్న విద్యార్థులు విద్య వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ పాలకులు విద్యను వ్యాపార సరుకుగా చూస్తున్నారని విద్యా రంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా నేటి పాలకవర్గాలు చూస్తున్నారని అన్నారు. దేశంలో దేశ ప్రగతి అశాస్త్రీయ వైపు నడిపించేందుకు నేటి పాలకులు విద్యారంగాన్ని మొత్తాని కూడా కుప్పకూల్చే పరిస్థితిని తీసుకొస్తున్నారు. అందరికి ఉచిత విద్య నాణ్యమైన విద్య అందించడం పాలకుల కనీస బాధ్యతగా ఉండాలని, 1966లోనే వచ్చిన ప్రొఫెసర్ కొఠారి కమీషన్ సిఫార్సులను పాలకవర్గాలు పక్కన పెట్టాయని, విద్యను గాట్స్ ఒప్పందంలో చేర్చడం వలన విద్య లాభాల పంటలా మారింది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొచ్చి భారతీయ విద్యా రంగంలో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్ట్ భావాలను తొలగించి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరణ చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటుంది. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని కోల్కోలేని విధంగా విధ్వంసం చేసింది. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా 30% మాత్రమే ఉన్న అధ్యాపకుల చేత నేడు యూనివర్శిటీలో బోధన జరుగుతుంది. ఇంకా ప్రాథమిక పాఠశాలలకు కనీసం మౌళిక వసతులు కల్పించకుండా విద్యార్థులు లేరన్న సాకుతో 5000 పైగా పాఠశాలను మూసివేశారు. ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు హామీలు చేసింది. విద్యారంగానికి పెద్దపీఠ వేస్తానని ప్రకటించి రాష్ట్ర బడ్జెట్‌లో 20% నిధులు కేటాయించాల్సిన చోట 7.8% మాత్రమే కేటాయించిందని అన్నారు. గాడి తప్పిన విద్యారంగాన్ని సరి చేయడానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా రంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది. కాని అవేం పట్టకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు అరెల్లి క్రిష్ణ, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా అప్పారావు, రాష్ట్ర కోశాధికారి వెంకటరెడ్డి, రాష్ట నాయకులు సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తాం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఐఎఫ్‌టియు ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యనగంటి రమేష్ అన్నారు. శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 138వ మేడే విజయవంతం కోసం రాష్ట్ర కమిటీ ప్రచురించిన వాల్ పోస్టర్‌ను ఆళ్లపల్లి భగత్‌సింగ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రను ఎండగట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యతపై దాడి చేసంతుందన్నారు. కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు ఏఐకేంఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్, అరుణోదయ జిల్లా సంస్కృతి సమైక్య జిల్లా కార్యదర్శి యనగంటి చిరంజీవి, లక్ష్మయ్య, బుద్ధి వెంకటేశ్వర్లు, హమాలి మేస్త్రీ కోరం రాంబాబు, శెట్టిపల్లి రాంబాబు, తోట వీరభద్రం, కనకరాజు గొగ్గల బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కరకగూడెం:** నేతకాని సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ చట్టాలు రాక ముందు నుండి తర తరాలుగా ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి , భూమి లేక , ఉద్యోగ అవకాశాలు లేక కూలీ నాలి చేస్తూ బ్రతుకుతూ వెళ్లదీస్తున్న మా కులస్థులకు ఏజెన్సీ చట్టాలు వర్తింప జేసేలా జీవో విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు ఆ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి

## రాష్ట్ర మంత్రి సీతక్క కు వినతి

ఈశ్వర్ నేతకాని ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ వాళ్ళు మమ్మలని కొండ గిరిజనులుగా గుర్తించారని, రాజ్యాంగం లో అట్టి విషయాన్ని పొందు పరచలేదని, తర్వాత కాలంలో ఏజెన్సీ చట్టాలు రావడంతో ఈ ప్రాంతంలో భూమిపై భూక్తిపై హక్కులు లేకుండా పోయాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి పార్టీ రాజకీయ నాయకులు మీకు అన్ని హక్కులు కల్పిస్తాం అని ఎన్నికల వేల హామీలు ఇవ్వడం, తర్వాత పేద ప్రజలను, వారి భవిష్యత్తు గురించి ఆలోచించక పోవడం సరైంది కాదని రాజకీయ నాయకులను హెచ్చరించారు. ఒకప్పుడు రాజకీయాలంటే కరెంట్, వ్యవసాయం, నీరు, చదువు, పంట గిట్టు బాటు ధరలు, ఆరోగ్యం, రోడ్లు వంటివి ఉండేవని, కానీ ఇప్పటి రాజకీయాలు అది ఫ్రీ, ఇది ఫ్రీ అంటూ ఉచిత హామీలు ఇస్తూ, ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని, ప్రజలకు వారి హక్కులు ఏంటో, వారి భావితరాల భవిష్యత్తు ఏమిటో తెలుసుకోలేని అయోమయానికి గురిచేస్తూ, ఉచిత పథకాల చుట్టూ తిరిగేలా ఒక మైండ్ గేమ్ ఆడుతున్నారని రాజకీయ పార్టీల పై మండి పడ్డారు. ప్రతి పేదొడికి సరైన న్యాయం జరిగే వరకూ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదోళ్ళు త్వరలో రాజ్యాధికారం వైపు అడుగులు వేసేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# లోక్ సభ ఎన్నికల పనుల పరిశీలన



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని కిష్టారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సదుపాయాలను తనిఖీ చేశారు. సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సత్తుపల్లి సెగ్మెంట్ ఈవిఎం స్ట్రాంగ్ రూం, కమీషనింగ్ రూం లను తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే మండల పరిధిలోని మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ బి. గంగారం వద్ద ఏర్పాటుచేసిన ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ను తనిఖీచేసి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే , ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, రోడ్లు రహదారుల శాఖ ఈఈ హేమలత, కల్లూరు ఆర్డిఓ, సత్తుపల్లి తహశీల్దార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలరామ్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

**ప్రజాపక్షం/భద్రాచలం :** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపుంచుకుందామని, అందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. శుక్రవారం జరిగిన పట్టణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతోందని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసే లక్ష్యంగా అంతా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతిర్యాల రవికుమార్, వినీల్, అడబాల వెంకటేశ్వర్లు, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఏ పాయం వాహనం తనిఖీ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని అనంతోగు గ్రామంలో ఎలక్షన్ కోడ్ తనిఖీలలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ నందు స్థానిక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో స్థానిక ఎంఎల్‌ఏ తన వాహనం దిగి పోలీసులకు సహకరించారు. ఈ తనిఖీలలో ఆళ్లపల్లి ఎస్ఐ రతీష్, హెడ్ కానిస్టేబుల్ వేములపల్లి రాజేశ్వరరావు, కానిస్టేబుల్ యండ్రాతి శ్రీనివాసరావు, టిఎస్‌ఎస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు తీవ్ర ఎండలో నీడ, నీళ్లు అందించాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని పుసుగూడెంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూ సుఫ్ ఆధ్వర్యంలో పనులు ప్రదేశాన్ని శనివారం సందర్శించారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ ఎండలో పని చేస్తున్న కూలీలకు కావాల్సిన మంచినీరు, నీడ పందిరిలు లేవు అని, వెంటనే ఎన్ఆర్‌జీఎస్ అధికారులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఫోన్‌లో మాట్లాడి తక్షణమే నీళ్లు, నీడ టెంట్స్ వేపించారు. ఉపాధి కూలీలకు వారం వారం పేమెంట్స్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 28న సత్తుపల్లిలో కాంగ్రెస్ సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 28వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. కావున సత్తుపల్లి నియోజకవర్గ కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఖమ్మంపై మోడీ ప్రత్యేక దృష్టి

**-బిజెపిని గెలిపిస్తే ఉద్యోగాల సృష్టి**
**-ఖమ్మంలో బిజెపి అభ్యర్థి వినోద్‌రావు భారీ ర్యాలీ**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం మీద మోడీ ప్రత్యేక దృష్టి సారించారని బిజెపిని గెలిపిస్తే ఉద్యోగాలను సృష్టించి యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తెలిపారు. ఖమ్మం పై ప్రత్యేక దృష్టి ఉన్నందునే నామినేషన్ కార్యక్రమానికి ప్రధాన మంత్రి ప్రత్యేక దూతగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను పంపించారని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలో ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కూడళ్లలో జరిగిన సభలలో వినోద్‌రావు మాట్లాడుతూ 29న బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ను కొత్తగూడెం పంపుతున్నారని మోడీ అండ ఉందని మీ ఆశీస్సులతో నన్ను ఎంపిగా గెలిపిస్తే ఖమ్మంకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. యావత్ దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుంటే ఖమ్మం పార్లమెంటు పరిధిలో మాత్రం సరైన ఎంపి లేకపోవడం వల్ల ఒక ఫ్యాక్టరీ కానీ, జాతీయ స్థాయి విద్యా సంస్థ కానీ, వైద్యశాల కానీ ఇక్కడకు రాలేదన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డగా ఇక్కడి సమస్యలు అన్ని తెలుసు అని బయట నుంచి వచ్చిన వ్యక్తులకు సమస్యలు తెలియవని వినోద్‌రావు తెలిపారు. పిండి లేకపోయినా రొట్టెలు చేస్తానని కాంగ్రెస్ హెచ్చులు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు గాలిలో కలిసి పోయాయని వినోద్‌రావు కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో త్రీటౌన్ అధ్యక్షులు కె. లక్ష్మి నారాయణ, ఈదుల వీరభద్రం, జంగిలి రమణ, పాపారావు, రవీంధర్, పమ్మి అనిత, సాయిరాం, బికాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపితోనే బిసిలకు న్యాయం ....**

దేశంలో ఓబిసిలకు, బిసిలకు బిజెపితోనే న్యాయం జరుగుతుందని తాండ్ర వినోద్‌రావు తెలిపారు. బిసి సన్నాహక సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం పురోగమనంలో ఉందని కానీ కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తుందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పేదరికం పోవాలంటే మోడీని మరోసారి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీరుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి విజయరామారావు, ఓబిసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భానుప్రకాష్, ఆర్. సత్యనారాయణ, జ్వాలా నర్సింహారావు, రుద్ర మాధవ్, బోయనపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలి

**- డా. సంజయ్ జి.కోల్టే**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి.కోల్టే అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్, వ్యయ పరిశీలకులు శంకర్ ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక ఆలా, ఎస్‌పి రోహిత్ రాజ్‌లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సంజయ్ జి,కోల్టే మాట్లాడుతూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృంధాలు క్రియా శీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్‌కు 72 గం.ల ముందు ఎంసిసి బృంధాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, విద్యా చందన, నోడల్ ఆఫీసర్లు, ఎన్నికల సూపరింటెండెంట్లు దారా ప్రసాద్, రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి విపి.గౌతమ్**



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి విపి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వారావుపేటలో పర్యటించి ఆయన నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఓటర్లకు అసౌకర్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. పోలింగ్ రోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. మండలంలో ఏమైనా గొడవలు జరిగే పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా అబ్జర్వర్, ఎసిపి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో రూ. 42.86 లక్షలు స్వాధీనం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వాహన తనిఖీల్లో భాగంగా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద ఎలాంటి బిల్లులు లేకుండా ఆర్టిసి బస్సులో తరలిస్తున్న రూ. 42,86,290 లను స్వాధీనం చేసుకున్నట్లు సిపి సునీల్ దత్ తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆదాయ పన్ను శాఖాధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో వాహన తనిఖీలను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. మిర్యాల గూడె నుంచి మణుగూరు వెళ్తున్న ఆర్టిసి బస్సులో సుజాతనగర్‌కు చెందిన వ్యక్తి ఈ నగదును తరలిస్తున్నారని ఆయన తెలిపారు. కల్లూరు మండలంలోని పేరువంచ గ్రామ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందం నిర్వహిస్తున్న తనిఖీలలో తిరువూరు నుంచి ఖమ్మం రూరల్ పెద్దతండాకు తీసుకెళ్తున్న రూ. 1,65,000లను కూడా సీజ్ చేసినట్లు సిపి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా నగదు తరలించడం సరి కాదని ఆయన తెలిపారు. రూ. 50వేలకు మించి నగదు, ఆభరణాలు ఉంటే ఖచ్చితంగా సీజ్ చేస్తామన్నారు.

## వడదెబ్బపై ప్రజలకు అవగాహన



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో శనివారం రాయపట్నం బిసి, ఎస్సీ కాలనీలలో ఆరోగ్య సిబ్బంది వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ సిబ్బంది ఐశ్వర్య, విజయ్‌కుమార్, ఆశాలు నానమ్మ, విజయలక్ష్మి ప్రజలకు వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వీలైనంత వరకు ఎండ సమయంలో బయటకు రాకుండా ఉండాలని, అత్యవసరమైతే ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే బయటకు రావాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుబాబుల్ తోట దగ్ధం



**ప్రజాపక్షం/ మధిర :** ప్రమాదవశాత్తు నిప్పంటుకుని సుబాబుల్ తోట దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఖమ్మంపాడులో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఖమ్మంపాడు గ్రామానికి చెందిన గడసందుల వెంకటేశ్వర్లు, బండి సీతారామయ్య, కళ్యాణపు పూర్ణయ్యలతో పాటు మరికొందరి రైతుల సుబాబుల్ తోట ప్రమాదవశాత్తు నిప్పంటుకుని అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సంఘటనలో సుమారు రూ.10లక్షలపైగా నష్టం జరిందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ సిబ్బంది సూచించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ మధిర :** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మధిర పట్టణంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా వెల్లుర్తిపాడు గ్రామం నివాసి పున్నారావు ఫంక్షన్‌కి వెళ్దామని చెప్పి ముందుగా భార్యను పంపించి నేను మధ్యాహ్నం వస్తాను చెప్పి ఫంక్షన్‌కి వెళ్లకపోవడంతో అనుమానం వచ్చిన బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. మద్యం అలవాటు ఉన్న పున్నారావును వైన్ షాపు పక్కనే ఉన్న మార్కెట్ యార్డ్‌లో ఉన్న స్థలాలను పరిశీలించగా మార్కెట్ యార్డ్‌లోని రైతు వేదిక పక్కన విగత జీవిగా కన్పించాడు. దీంతో పున్నారావు మృతిపై పలు అనుమానాలు రావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించగా టౌన్ ఎస్సై సంధ్య సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించగా మృతదేహంపై తీవ్రమైన గాయాలు కావడంతో బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సిఎస్ఐ చర్చీలో విబిఎస్



**ప్రజాపక్షం/భద్రాచలం :** స్థానిక సిఎస్ఐ చర్చిల్లో విబిఎస్ తరగతులు నిర్వహిస్తున్నారు. పాస్టర్ రమేష్, శాంతకుమార్‌ల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న తరగతుల్లో పిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా పిల్లలకు బైబిల్ పాఠాలు నేర్పిస్తూ సందేశాత్మక కథలను చెబుతూ దైవభీతిని నింపుతున్నారు. ప్రతి రోజూ సుమారు 100 మంది పిల్లలు ఈ తరగతులకు హాజరవుతుండగా, వారికి ఐస్ క్రీమ్స్, బిస్కెట్స్, ఇతర తినుబండారాలను పలువురు అందజేస్తున్నారు.